RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 116 పేజీలు: 08 శుక్రవారం10అక్టోబర్2025




# లోకల్ బాడీ ఎన్నికలు నిలిపివేత

## స్థానిక ఎన్నికలకు హైకోర్టు స్టే

ప్రజా గొంతుక డెస్క్ హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. తెలంగాణ లోకల్ బాడీ ఎన్నికలను నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీవో 9 పై కూడా హైకోర్టు స్టే విధించింది.దీనిపై రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. మరొకవైపు నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిలో భాగంగా విచారణను ఆరు వారాలు వాయిదా వేసింది. హైకోర్టు నిర్ణయంతో రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. హైకోర్టు ఆర్డర్‌ను పరిశీలించిన తర్వాత రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోనుంది.



## ఎన్నికల కోడ్ అమలు లేనట్టే?

ప్రజా గొంతుక డెస్క్ ఎన్నికల నోటిఫికేషన్‌పై కూడా స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులపై రాష్ట్ర ఎన్నికల సంఘం స్పందించింది. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు తీర్పును పాటిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు గురువారం ఎన్నికల సంఘం సెక్రెటరీ ప్రెస్‌నోట్ విడుదల చేశారు. కోర్డు ఆర్డర్ కాపీ వచ్చాక ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, తదుపరి విచారణ 6 వారాలకు వాయిదా వేయడంతో.. అప్పటి వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలు లేనట్టేనని స్పష్టం అవుతోంది.



## టీడీపీ కార్యకర్త నా కుటుంబసభ్యుడే

ప్రజా గొంతుక డెస్క్ లోకేశ్ మాట్లాడుతూ, “టీడీపీ కార్యకర్తలంతా నా కుటుంబసభ్యులే. వారికి ఏ కష్టమొచ్చినా నేనే ముందుండి ఆదుకుంటా” అని హామీ ఇచ్చారు.నారా లోకేశ్ వ్యాఖ్యలు టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపాయి.



## ‘సోలార్’ వినియోగంపై తెలంగాణ ఆసక్తి

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో విద్యుత్ రంగం బలోపేతంలో భాగంగా సోలార్ విద్యుదుత్పత్తి, వినియోగంలో ఆసక్తిగా ఉన్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సోలార్ రంగంపై ఆసక్తిగా ఉందని తెలుసుకొని కొన్ని ప్రతిపాదనలతో వచ్చినట్టు జర్మనీ ప్రతినిధులు తెలుపగా ఆయన పైవిధంగా స్పందించారు. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు, 200 యూనిట్ల వరకు గృహజ్యోతి పథకం కింద ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, వాటి లబ్ధిదారులకు సోలార్ విద్యుత్ అందించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు

## అమృత ఆరోగ్య పథకం

ప్రజా గొంతుక డెస్క్ అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులకు అమృత ఆరోగ్య పథకం వర్తింపులో మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 2,812 మందికి అమృత ఆరోగ్య పథకాన్ని వర్తింప చేస్తున్న ఏపీ ప్రభుత్వం అదనంగా 1113 మంది నిరాశ్రయులు, వృద్ధులు, అనాథలకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులలో పేర్కొంది ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ ఉత్తర్వులను జారీ చేశారు.





## కుటుంబానికో ప్రభుత్వ ఉద్యోగం

ప్రజా గొంతుక డెస్క్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్.కొత్త ప్రభుత్వం ఏర్పడిన 20 రోజుల్లోనే చట్టాం కూడా తీసుకువస్తామని ప్రకటించారు. బీహార్‌లో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండడంతో పార్టీలు హామీల వర్షం కురిపిస్తున్నాయి.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం10అక్టోబర్2025

# వలిగొండలో కాన్సీరామ్ వర్ధంతి కార్యక్రమం



వలిగొండ ప్రజా గొంతుక యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్సీరామ్ 19వ వర్ధంతి కార్యక్రమాన్ని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉద్యమకారులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు రాజ్యాంగం అమలు కోసం కాన్షిరాం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్ గుండు కృష్ణ సాయిని యాదగిరి సంగిశెట్టి క్రిస్టఫర్ మస్కు నరసింహ.చేగురి అజయ్ ఎడవెల్లి చందు విజయ్ రాజు కృష్ణ స్వామి వెంకటేశం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# వలిగొండలో పిడుగుపాటుకు గేదె మృతి



వలిగొండ ప్రజా గొంతుక వలిగొండ మండలంలోని సంగె%శీ% గ్రామంలో బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో భారీ వర్షంతో పాటు ఉరుములు మెరుపులతో పిడుగు పడి చిలుకల లింగస్వామి అనే రైతువ్యవసాయ బావి వద్ద పాడి గేదే పై పిడుగు పడడంతో గేద అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం మృతి చెందిన గేదె విలువ సుమారు లక్ష 30 వేల రూపాయలు ఉంటుందని అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు

# ఎస్ జి ఎఫ్ ఉషూ పోటీల్లో గెలుపొందిన తవక్కల్ విద్యార్థి




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ గురువారం తవక్కల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి ఈ యశ్వంత్ గత నెలలో 22 నుండి 24 తారీకు వరకు జిల్లా జోనల్ స్టేట్ లో నిర్వహించిన 69వ ఎస్ జి ఎఫ్ ఉషూ పోటీల్లో 45కేజీ విభాగంలో జోనల్ స్థాయిలో గెలుపొంది 25. 27వ తేదీ లో మహబూబాబాద్ లో నిర్వహించిన స్టేట్ లెవెల్ ఎస్ జి ఎఫ్ పోటీల్లో తృతీయ స్థానాన్ని సాధించుకున్నాడు, గెలుపొందిన క్రీడ కారుని కోచ్ జూల శ్రీనివాస్ లను తవక్కల్ హై స్కూల్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ , ప్రిన్సిపాల్ రామకృష్ణ అభినందించారు, అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఇటువంటి క్రీడలను ప్రోత్సహిస్తున్నటువంటి కలెక్టర్ డీఈఓ యాదయ్య డివైస్ ఓ హనుమంత్ రెడ్డి ఎస్ జి ఎఫ్ సెక్రటరీ యాకూబ్ కి అభినందనలు తెలియజేశారు, పిల్లలకు చదువుతోపాటు మానసిక ఉల్లసానికి శారీరక దారుఢ్యానికి ముఖ్యంగా ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ కరాటే ఇలాంటివి నేర్చుకోవడం వలన వారికి వారే రక్షకులుగా ఉంటూ వారికి మనోధైర్యం పెరుగుతుంది అని తెలియజేశారు


# ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్ ఓను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్: ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌కి నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ ఓ)గా బాధ్యతలు స్వీకరించిన కె శ్రీధర్ రావు ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్ హెచ్ ఓ శ్రీధర్ రావు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, సామాజిక సమానత్వం కోసం పోలీసులు ప్రజలు కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ ఎమ్మేస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పొడిశెట్టి ప్రతాప్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు మాచెర్ల బాబు మాదిగ ఎమ్మేస్ పి మండల అధ్యక్షులు ఎండి శామీశోద్దీన్ మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ,బొక్క ప్రేమ్మాదిగ, నక్క ప్రవీణ్ మాదిగ, గబ్బేట సిద్దు మాదిగ, గంగారపు ప్రదీప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుడి భార్యకు విడో పెన్షన్ ఇవ్వడం లేదని అంబేద్కర్

## విగ్రహం ముందు బాధితురాలు ఆందోళన





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల గురువారం సింగరేణి కంపెనీ లో విధులు నిర్వహించి మరణించిన కార్మికుని భార్య కు విడో పెన్షన్ ఇవ్వకుండా కార్మికుని భార్య ను ఇబ్బందులకు గురి చేస్తున్న సింగరేణి సీఎం పి ఎఫ్ అధికారులు , తనకు న్యాయం చేసి వెంటనే విడో పెన్షన్ ఇవ్వాలని పత్రికా ముఖంగా కోరినారు వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మండలంలోని పుల్యాల ఓదెలు సింగరేణి సంస్థలో ట్రామర్ గా ఐ కే, 1 ఇంక్లైన్ లో విధులు నిర్వహించేవాడు. అతను అనారోగ్యంతో 2001 లో గోల్డెన్ షేక్ హ్యాండ్ పెట్టుకుని 27-09-2024 న మరణించాడు. అతని భార్య పుల్యాల ఓదమ్మ తన భర్త పెన్షన్ను తనకు విడో పెన్షన్ కోసం శ్రీరాంపూర్ సింగరేణి అధికారులకు దరఖాస్తు పెట్టుకుని 5-6 మాసాలు గా జోక్యం చేస్తున్నారని పేర్కొన్నారు తన భర్త కు సంబందించిన ఫైల్ ఎక్కడో ఉన్నదని ఆ ఫైల్ దొరకట్లేదు అని సంబధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు అని ఓదమ్మ కంటతడి పెట్టారు ఆమెకు సంఘీభావంగా మంచిర్యాల జిల్లా. సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ చనిపోయిన కార్మికుడు పుల్యాల ఓదెలు భార్య కు విడో పెన్షన్ మంజూరు చేయకుండా గత 5-6 మసాలా నుండి ఆఫీస్ ల చుట్టూ తింపించుకోవడం భావ్యం కాదని వెంటనే చనిపోయిన కార్మికుని భార్య ఓదమ్మ కు వెంటనే కోల్ మైన్స్ పెన్షన్ మజురు చేయాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తున్నది. లేని ఎడల శ్రీరాంపూర్ జిఎం ఆఫీస్ గోదావరిఖని సీఎం పిఎఫ్ కార్యాలయం ముందు శాంతియుతంగా బాధితురాలతో కలిసి ఆందోళన చేస్తామని పేర్కొన్నారు

# ఎస్సీ గురుకుల పార్ట్‌టైమ్ ఉద్యోగుల పై ప్రభుత్వ నిర్లక్ష్యం ఎం.ఎస్.ఎఫ్




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :- రాష్ట్రంలో ఎస్సీ గురుకుల పార్ట్‌టైమ్ ఉద్యోగులపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఎం.ఎస్.ఎఫ్) ఆరోపించింది. అచ్చంపేట పట్టణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఎం.ఎస్.ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుక్కపురం మహేష్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ గురుకులాల్లో పనిచేస్తున్న సుమారు ఏడు వేలమంది పార్ట్‌టైమ్ ఉద్యోగులు గత నాలుగు నెలలుగా వేతనాలు పొందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. తక్కువ జీతాలతో కుటుంబాలు నెట్టుకొస్తున్న ఉద్యోగులు ఇప్పుడు పండగలు జరుపుకోలేక, ఆకలి తోసుకుంటూ రోజులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇతర ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులల్లో ఉద్యోగుల వేతనాలు చెల్లించి, కేవలం ఎస్సీ గురుకుల పార్ట్‌టైమ్ ఉద్యోగులను పక్కన పెట్టడం ఉద్దేశపూర్వక వివక్షగా ఎం.ఎస్.ఎఫ్ అభివర్ణించింది. ఈ చర్య ఎస్సీ గురుకుల వ్యవస్థను బలహీనపరచే కుట్రగా భావిస్తున్నామని బుక్కపురం మహేష్ అన్నారు.“ఇది పేద ఎస్సీ విద్యార్థులపై వివక్ష.ఇది సామాజిక న్యాయాన్ని అవమానించే చర్య. ఇది గురుకుల వ్యవస్థను బలహీనపరచే దుష్టయత్నం.”అని ఆయన తీవ్రంగా విమర్శించారు.మంత్రులు, అధికారులు రాజకీయ వేదికలపై పరస్పర విమర్శలు చేసుకోవడానికి సమయం కేటాయిస్తూనే తమ శాఖల్లో నెలల తరబడి వేతనాలు విడుదల చేయకపోవడం ఘోర పరిపాలనా వైఫల్యం అని మండిపడ్డారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ గురుకుల ఉద్యోగుల వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. “వేతనాలు వెంటనే విడుదల చేయకపోతే, మాదిగ రిజర్వేషన్స్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు చేపడతాం” అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏడెల్లి ఆంజనేయులు, రాజు, శ్రీనాథ్, అంజి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తాడ్వాయి ఏ టీ సి. కాలేజీని సందర్శించిన. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.




ప్రజాగొంతుక న్యూస్. కామారెడ్డి ప్రతినిధి.. కరుణాకర్ గురువారం జిల్లా తాడ్వాయి మండలం లో ఉన్నటువంటి అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్- ఏటీసీ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి ఏటీసీ లో ఉన్నటువంటి అధునాతనమైన మిషన్స్ యొక్క పనితీరు గురించి తెలుసుకోవడం జరిగింది. తదనంతరం విద్యార్థులతో ట్రైనింగ్ ఎలా జరుగుతుందనే విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అధునాతనమైన నైపుణ్యాలను ప్రతి ఒక్క విద్యార్థి అందిపుచ్చుకొని భవిష్యత్తులో అత్యున్నతమైన స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తాడ్వాయి ఐటిఐ/ఏటీసీ ప్రిన్సిపల్(పేస్) జి కనకయ్య, ఏటీసీ ఇన్చార్జి రమేష్, సిబ్బంది వెంకటరమణ, అరవింద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు దళిత సి.జె.ఐ గావాయ్‌పై దాడిని

# కండించిన ఎమ్మార్పీఎస్‌నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:ధర్మసాగర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) మండల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ అధ్యక్షత వహించగా, ప్రధాన అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు మాత్రం చూసీ చూడనట్టుగా ప్రవర్తిస్తున్నాయి. ఇటీవల సుప్రీం కోర్టు దళిత ప్రధాన న్యాయమూర్తి (సి.జె.ఐ) గావాయ్ గారు పై చెప్పుతో దాడి జరగడం, అలాగే తెలంగాణ రాష్ట్ర దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారిపై మాటల దాడి జరగడం అత్యంత సిగ్గుచేటు సంఘటనలు. ఇటువంటి దాడులను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం” అని పేర్కొన్నారు.అదేవిధంగా దళితులపై దాడులను అరికట్టేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు బలమైన చట్టాలను తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు:ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పొడిశెట్టి ప్రతాప్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు మాచెర్ల బాబు మాదిగఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఎం.డి. శంషుద్దీన్ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సింగాపురం పవన్ మాదిగ మండల నాయకులు గొల్లపల్లి అనిల్ మాదిగ, చిలుక రాజు మాదిగ, బొక్క ప్రేమ్ మాదిగ, నక్క ప్రవీణ్ మాదిగ, గబ్బేట సిద్దు మాదిగ, గంగారపు ప్రదీప్ మాదిగ, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి టపాసు ల అక్రమ స్థావరాలపై టాస్క్

# ఫోర్స్.పోలీసుల సంయుక్త దాడులు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు దీపావళి టపాసుల అక్రమ నిల్వలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ మరియు భద్రాచలం పోలీసులు సంయుక్తంగా దాడులను నిర్వహించడం జరిగింది.భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ,ఇండస్ట్రీయల్ ఏరియా మరియు గ్యాస్ గౌడన్ ఏరియాలలో జనావాస ప్రాంతాలలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన నలుగురు వ్యక్తులపై భద్రాచలం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడమైనది.సుమారుగా పది లక్షల రూపాయల విలువ గల దీపావళి టపాసులను స్వాదీనం చేసుకున్నారు.ఎవరైనా అనుమతులు లేకుండా,నియమ నిబంధనలను పాటించకుండా దీపావళి టపాసులను అక్రమంగా నిల్వ ఉంచితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాచలం సీఐ నాగరాజు తెలిపారు.ఈ విధంగా నివాస ప్రాంతాలలో ఉంచిన నిల్వల వలన గతంలో చాలా చోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించి అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగింది.ప్రజాహితార్థం ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఎవరైనా ఈ విధంగా టపాసులను అక్రమంగా నిల్వ ఉంచినట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 నకు గానీ,స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ మరియు సీఐ నాగరాజు కోరారు.ఇట్టి దాడులలో టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు సిబ్బంది పాల్గొన్నారు




# ధూమపానం ఆరోగ్యానికి హానికరం

యువత ధూమపానానికి దూరంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్,/9 ఉండాలని అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ శివ కుమార్ సూచించారు. గురువారం అశ్వాపురం మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 3.0 నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా టొబాకో వల్ల నష్టాలపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం టొబాకో వాడటం వల్ల వచ్చే నష్టాలను వివరించారు. క్యాన్సర్ కు కారణం అవుతుందని కావున ధూమపానానికి దూరంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు, ఎం ఐ హెచ్ పిఎస్, ఏ ఎన్ ఎం ఎస్ఆశాలు , తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "ఓటు చోరి సంతకాల సేకరణ" కార్యక్రమం





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో గురువారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటు చోరీ" కార్యక్రమాన్ని జనాల్లోకి తీసుకు వెళ్లే విధంగా ప్రయత్నం చేయాలని టీ పి సి సి ఆదేశానుసారం .ఓటు చోరీ సంతకాల సేకరణ.కార్యక్రమం స్థానిక అమ్మ గార్డెన్ స్టేజ్ వద్ద ఏర్పాటుచేసి ఓటర్లకు, ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మరియు ఎలక్షన్ కమిషన్ ఏ విధంగా గత పార్లమెంటు ఎలక్షన్స్ లో ఓటు చోరికి పాల్పడ్డాయో అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా ప్రజల వద్ద నుంచి సంతకాలను స్వీకరించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్ ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వము కనివిని ఎరుగని రీతిలో ఓటు చోరికి పాల్పడి మూడోసారి అధికారం చేపట్టిందని, రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని, ఎలక్షన్ కమిషన్ను తన గుప్పిట్లో పెట్టుకుందని, రాజ్యాంగబద్ధ సంస్థలపై పెత్తనం చెలాయిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని పేర్కొన్నారు. గత పార్లమెంట్ ఎలక్షన్స్ లో బెంగళూరులోని మహాదేవపుర నియోజకవర్గ పరిధిలో లక్షకు పైగా ఓట్లు చోరీ జరిగిందని తెలిసిన ఎలక్షన్ కమిషన్ ఇప్పటివరకు తన నిబద్ధతను,నిజాయితీని నిరూపించుకోలేకపోయిందని దానికి కారణం అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ అని ఎద్దేవా చేశారు. ఒక్కరికి ఒక్క ఓటు మాత్రమే ఉండాలి, ఒక ప్రాంతంలోనే ఉండాలి, ఒకేసారి ఓటు వేయాలి. కానీ గత ఎలక్షన్స్ లో ఓటర్ లిస్టుల్లో భారీ అవక తవకలు చేసి బీజేపీ గద్దెనెక్కిందని, ఇది ముమ్మాటికీ అప్రజాస్వామీకం, రాజ్యాంగ విరుద్ధం. రాహుల్ గాంధీ బయటపెట్టిన ఈ అవినీతి ఓటు చోరీ ఇటు బీజేపీకి అటు ఎన్నికల కమిషన్కు మింగుడుపడటం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రాజు,టీపీసీసీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య,మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి,మెట్ట సుధాకర్,గోపతి బానేష్,గోపు రాజం,మాజీ కౌన్సిలర్లు బొద్దుల ప్రేమ్ సాగర్,ఎర్రబెల్లి రాజేష్, ఆకుల వెంకటస్వామి, కుర్మా సురేందర్,పందిరి లింగయ్య,నేరెళ్ల చంద్రయ్య, ఉటూరి రాజానర్సు,కూనరాపు శివ, బింగి రమేష్,ఈసారపు రమేష్ మరియు 8,9 వ వార్డుల కార్యకర్తలు,ఓటర్లు, ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే లక్ష్య సాధనకు కృషి చేయాలి.. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.

ప్రజాగొంతుక//హత్నూర//అక్టోబర్9// మండల కేంద్రమైన హత్నూర గ్రామంలోనిఐటిఐ సమీపంలో ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీ ఏటిసి సెంటర్ ను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఏటీసీ సెంటర్లో కొనసాగుతున్న బోధన విధానం,విద్యార్థులకు అందిస్తున్న సాంకేతిక శిక్షణను పరిశీలించారు.విద్యార్థులతో వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.నేటి కాలంలో సాంకేతిక నైపుణ్యం కలిగినవారి కే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.ఏటీసీలో అమలవుతున్న కోర్సులు అధునాతన మిషనరీలు అభివృద్ధి పనులపై వివరాలను సంబంధిత అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు.ఏటీసీ ద్వారా అందిస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం.ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సమయానికి సిబ్బంది ఆసుపత్రికి వస్తున్నారా లేరా సరిపడే మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్శనలో కలెక్టర్ వెంట హత్నూర తహసిల్దార్ పర్వీన్ షేక్. ఎంపీడీవో శంకర్.ఏటీసీ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సిపిఎం టిఆర్ఎస్ మధ్య కుదిరిన ఒప్పందం





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల స్థాయిలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ మరియు సిపిఎం పార్టీల మధ్య జరుగుతున్న స్థానిక పొత్తుల చర్చలు ఫలించాయి. ఇరు పార్టీలు ఏకగ్రీవ అభిప్రాయంతో మండలంలో ఉన్న 12 ఎంపీటీసీలు గాను టిఆర్ఎస్ 10 ఎంపీటీసీలు సిపిఎం పార్టీ రెండు ఎంపీటీసీలు మల్లారం ఖమ్మంపాడు పోటీ చేసేందుకు మరియు సిపిఎం పార్టీకి మండల పరిషత్ నందు కో ఆప్షన్ ఇచ్చేందుకు రెండు పార్టీలు నాయకత్వం ఏకగ్రీవ అభిప్రాయాన్ని తెలియజేశాయి. ఈ విషయాన్ని స్థానిక బి ఆర్ ఎస్ కార్యాలయం నందు ప్రకటించాయి. ఈ కార్యక్రమం లో రెండు పార్టీల మండల నాయకత్వం ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# దేవాలయ అభివృద్ధికి సహకరిస్తా..

శివాలయం నిర్మాణానికి సిమెంటు,ఇసుక,40 వేలు రూపాయల మెటీరియల్ పంపించిన ఎన్నారై బుయ్యని రాఘవేందర్ రెడ్డి. కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్ :వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం నిర్మాణానికి 60 బస్తాల సిమెంటు,18 వేల రూపాయల ఇసుక సుమారు రెండు కలిపి 40 వేల రూపాయలకు సంబందించిన మెటీరియల్ దేవాలయ నిర్మాణానికి ఎన్నారై బుయ్యని రాఘవేందర్ రెడ్డి పంపించడం జరిగింది.ఈ సందర్భంగా బుయ్యని రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ తన ప్రాంతం ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందాలంటే నా వంతు సాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని రాఘవేంద్ర రెడ్డి తెలియజేశారు.ముఖ్యంగా ఈ దేవాలయ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేసి సహకరిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి జన్మదిన వేడుకలు..



ప్రజాగొంతుక//నర్సాపూర్//కౌడిపల్లి//అక్టోబర్9//మండల కేంద్రం కౌడిపల్లి లో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి జన్మదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.స్తానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు పూలమాలలు, శాలువాలతో సుహాసిని రెడ్డి నీ ఘనంగా సన్మానించారు.అనంతరం కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి నిత్యం ప్రజలమధ్య ఉంటూ ప్రజల క్షేమం కోరుకునే మహిళా నాయకురాలు మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు

# పార్థివ దేహానికి నివాళులు అర్పించిన హైకోర్ట్ న్యాయవాది,ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్








ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: అక్టోబర్:09 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం పాలెం గ్రామానికి చెందిన బిసి సంఘం యువ నాయకులు కాట్నం సతీష్ గౌడ్ ఆకస్మికంగా మరణించినారు అట్టి విషయం గ్రామ యువత ద్వారా తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్ళి పూల మాల తో వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి పాడే మోసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కాట్నం సతీష్ గౌడ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని ఎల్లప్పుడూ ఆకాంక్షిచేవారని వారిని కోల్పోవడం చాలా భాధకారం అని హైకోర్ట్ న్యాయవాది, ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ సందర్భంగా బాధతప్పత హృదయం తో గుర్తు చేసుకొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్, నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# గొల్లూర్ గ్రామంలో.. బిజెపిలో భారీ చేరికలు



బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు యదేష్ ఆధ్వర్యంలో భారీ చేరికలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 9:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గొల్లూర్ గ్రామంలో.. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యదేశ్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో నుండి 25 మంది ముఖ్య నాయకులు బిజెపి పార్టీలో చేరారు నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కోపన్ చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు టి యాదేశ్ మాట్లాడుతూ .. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఆర్ రాము నాయక్, సిద్దతి మాధవ్ చారి, శ్రీనివాస్, దారా శ్రీనివాస్, దార మధు, ధార నరసింహ, తోపాటు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# బిజెపిలో చేరికల జోష్... బిఆర్ఎస్, కాంగ్రెస్ ల నుండి భారీగా చేరికలు



ప్రజలు కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరు – శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 9:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ గొల్లూరు గ్రామంలో ఈరోజు మండల బిజెపి అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల నాయకులు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ , మరియు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇరు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, మాజీ మండల్ అధ్యక్షులు మాధవచారి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు రఘుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అదుపుతప్పి పొలాల్లోకి దూసుకుపోయిన కారు

వెంకటాపురం అక్టోబర్ (9) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగుజిల్లా, వెంకటాపురం మండలం, వెంకటాపురం నూగూరు గ్రామాల మధ్య గురువారం మధ్యాహ్నం ప్రమాదం తృటిలో తప్పింది. వెదుళ్ళు చెరువు సమీపంలో వెళ్తున్న కారు రహదారిపై ఉన్న గోతుల్లో పడటంతో అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకు పోయింది. కారులో డ్రైవర్ ఒక్కరే ఉండగా, అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదు. సమాచారం అందుకున్న స్థానికులు, జేసీబీ సాయంతో కారును రహదారిపైకి తీసుకువచ్చారు.

4

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శుక్రవారం 10 అక్టోబర్ 2025



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

జగిత్యాల జిల్లా అక్టోబర్ 9 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక స్వచ్ఛంద సేవా సభ్యులు పొన్నం రాజలింగం గౌడ్ సంయుక్తంగా నిర్వహించిన "ఉచిత నేత్ర వైద్య శిబిరం"కు ముఖ్య అతిథులుగా తాటిపాముల వినోద్ కుమార్ డిసిఎంసి మరియు శ్రీరాముల సుదర్శన్ చార్టర్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు, ఈ నేత్ర వైద్య శిబిరంకు పరిసర గ్రామాల ప్రజలు105 మంది హాజరు కాగా రేకుర్తి హాస్పిటల్ టెక్నీషియన్ చింతల ప్రభాకర్ వ్యాధిగ్రస్తులను పరీక్షించగా 65 మంది ఉచిత ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించి ఈరోజు ఉచిత రవాణా ద్వారా ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి హాస్పిటల్ కు వారిని తరలించడం జరిగింది రేపు మోతే బిందు ఆపరేషన్ నిర్వహించి ఎల్లుండి శ్రీరాముల పల్లె గ్రామం నందు చేర్చడం జరుగుతుంది అని అధ్యక్షులు వడ్లగట్ట శంకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్ కోశాధికారి సామల శ్రీహరి మరియు లయన్ సభ్యులు దోపటి దేవదాస్, మానపురి శ్రీనివాస్, స్థానిక ఆర్ఎంపీ డాక్టర్లు మరియు ఏఎంసి చైర్మన్ పురపాటి రాజిరెడ్డి మాజీ సర్పంచ్ శనిగరపు మల్లేశం వేదావతి తాజా మాజీ ఎంపిటిసి లంబ లక్ష్మణ్ దానవ్వ మరియు నేరెళ్ల రాజిరెడ్డి కిష్టంపేట రమేష్ రెడ్డి గడ్డం తిరుపతి రెడ్డి సల్లూరు శోభన్ గౌడ్ నల్ల నరసింహారెడ్డి రేవల్లి సూర్య దీనికి సహకరించిన రెడ్డి సంఘం అధ్యక్షులు గుండేటి తిరుపతి రెడ్డి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## యువకుల్లారా ఇప్పటికైనా మేలుకో...

-గ్రామం అభివృద్ధి జరగాలి అంటే ప్రజా పోరాటం చేసే యువత సర్పంచ్ కావాలి...
-భీమ్ ఆర్మీ గద్వాల జిల్లా నాయకులు బల్గేర మోజెష్...- జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి



అక్టోబర్ 9( ప్రజా గొంతుక ).జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని ప్రతి గ్రామంలో యువత మేలుకోండి ఎందుకంటే ఇప్పుడు ఈ జడ్పిటిసిలు ఎంపిటిసి లు ఎలక్షన్లో వస్తున్నాయి అలాగే యువకుల్లారా ఇంకా ఎన్ని రోజులు రెడ్ల కింద బానిసలుగా ఉంటారు. ఆ గద్వాల నియోజకవర్గం లో రెడ్ల నీ ఢీకొట్టాలంటే యువత సర్పంచ్ కావాలి. అప్పుడే మన బ్రతుకులు మారుతాయి లేకపోతే మన బ్రతుకులు ఎప్పటికీ మారవు. ఇంకా వాళ్ల కు బానిసలుగా ఉండాల్నా అని అన్నారు. యువత మేలుకొని చికెన్ ముక్కకి ఒక చుక్క మందుకి ఆశపడి ఓటును అమ్ముకుంటారా.. ఆ ఓటు మనమే వేసుకుంటే బాగుంటుంది కదా? అని అన్నారు.మన బ్రతుకులు మారాలంటే గ్రామాలలో యువకులు ధైర్యంగా ముందుకు అడుగులు వేసి పోటీకి సిద్ధంగా ఉండాలని భీమ్ ఆర్మీ నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా మోజెస్ అన్నారు.



## ఎప్పుడైనా ఎన్నికల శంఖానికి బిజెపి సై..

కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలో వణుకుపుట్టేలా బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం. ఎప్పుడైనా స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయ దుందుబి మోగిస్తుంది.కులకచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలంలో కేంద్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ఎంపీటీసీ/జడ్పీటీసీ దృష్టిలో ఉంచుకొని,భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ ఘనపూర్ వెంకటయ్య గౌడ్,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య,దిశా అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్, మహిళ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్యవెంకట్ రాంరెడ్డి, బృంగి హరికృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,చంద్రలింగం,ఎన్నికల కో కన్వీనర్ గాదె మల్లేష్,కృష్ణారెడ్డి పాల్గొని మండల ముఖ్య నాయకులకు,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ రానున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాలలో బిజెపి జెండా రెపరెపలాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఎంపీ ఎన్నికల్లో ఏ విధంగా పనిచేశారో,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,బూతు అధ్యక్షులు,వివిధ గ్రామాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# అన్నదానంతో ఐక్యత పెంపు



ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 9 /రుద్రంపూర్ అన్నదానం పరమోన్నత దానం అన్న నానుడికి సార్థకత చేకూరుస్తూ, దేవి నవరాత్రుల పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఎస్ %డ% పిసి డిపార్ట్మెంట్ కార్యాలయంలో నెలవైవున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం మొదలైన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలెం రాజు మాట్లాడుతూ, మహా అన్నప్రసాద కార్యక్రమాలు మనలో ఐక్యతను, ప్రేమాభిమానాలను పెంపొందించడంలో దోహద పడతాయని, సింగరేణి ప్రాంతంలో కార్మికుల ఐక్యతకు ఇవి నిదర్శనాలని అన్నారు.ప్రతి సంవత్సరం నవరాత్రులలో అమ్మవారి కృపకు కృతజ్ఞతగా అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ప్రసాదంగా వడ్డించిన అన్నసమయాల్లో శుద్ధత, నాణ్యతకు పెద్ద పీట వేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని, పూజలు నిర్వహించి అనంతరం ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం కోటి రెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్, సివిల్ ఏజీఎం సిహెచ్ రామకృష్ణ, ఏఐటియుసి బ్రాంచి సెక్రటరీ గట్టయ్య, జూనియర్ ఇన్స్పెక్టర్ టి. వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి, జమేదర్ జయరాజు, కే కుమార్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ జితుకు రాంబాబు, ఏరియా ఇంటెలిజెన్స్ మల్లికార్జున్, జనార్దన్, టెంపుల్ కమిటీ సభ్యులు పిట్టల చంద్రమోహన్, సీతారాం, రమేష్ బాబు, కోడి నవీన్, విజయకుమార్, లక్ష్మణ్ రావు, వాసిరెడ్డి సురేష్, సురేష్, ప్రైవేటు సూపర్వైజర్ సుంకరి శ్రీనివాస్, గుళ్ళ ఈశ్వరరావు, ప్రైవేట్ గార్డ్స్ టి కిరణ్, బానోత్ కృష్ణ, బానోత్ రవి, చిలక నాగేష్, ఆర్ మురళి తో పాటు ఏరియా అధికారులు, యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## -మల్దకల్ మండలం కేంద్రం లో ఘనంగా కాన్షిరాం 19 వ వర్ధంతి.

-కాన్షిరాం పోరాటన్ని,శ్రమని ఆదర్శంగా తీసుకొని పోరాటం చేస్తాం.-బిఎస్పీ గద్వాల్ గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు బండారి ఎస్ రాజ్. -జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలో ప్రధాన కార్యదర్శి నరేష్ , మరియు మల్దకల్ మండలం అధ్యక్షులు ఉలిగడ్డల గోవింద్ ఆధ్వర్యంలో జరిగిన కాన్షిరం 19వ వర్ధంతి ప్రోగ్రాం కి ముఖ్య అతిథిగా బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు బండారి యస్.రాజ్ పాల్గొని ఆయన మాట్లాడుతూ...నా ప్రజలు ఈ దేశంలో పాలితులుగా కాక పాలకులుగా ఉండాలి" అని అంబేద్కర్ కన్న కలల్ని సాఫల్యం చేశాడు మాన్యశ్రీ కాన్షీరామ్. స్వతంత్ర భారత దేశ చరిత్రలోనే మొట్టమొద టిసారిగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి ఒక చామర్ మహిళను ముఖ్యమంత్రిగా చేసి చెప్పులు కుట్టే చేతులకు రాజదండాన్ని అందించా దు.ఇదంతా రాత్రికి రాత్రే జరిగిపోలేదు. ఎన్నో రోజులు, ఎన్నో నెలలు, ఎన్నో సంవత్సరాలు, ఎన్నో దశాబ్దాలు సాగిన రాజకీయ వ్యవసాయం,త్యాగశీలమైన ఆచరణ, నిరంతర శ్రమ, చేసిన వారు అన్నారు.



## సీనియర్ రిపోర్టర్ కు కేఎల్ఆర్ పరామర్శ

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 9:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని ఆకుల మైలారంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ..విధి నిర్వాహణలో ఉన్న యాదారం సీనియర్ రిపోర్టర్ కాలె పెంటయ్య ఇటీవల యాక్సిడెంట్ లో గాయపడ్డారు. కాంగ్రెస్ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.... కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామంలో రిపోర్టర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన కుటుంబానికి భరోసా ఇచ్చిన కిచ్చెన్నగారు.. కాలె పెంటయ్య పూర్తి ఆరోగ్యంగా కోలుకునే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కొంత ఆర్థిక సహాయం అందించిన లక్ష్మారెడ్డి... ఆరోగ్య పరిస్థితిని వాకాబు చేశారు. కుటుంబానికి అండగా ఉండాలని కందుకూరు మండలం ఆకులమైలారం నాయకులకు కేఎల్ఆర్ సూచించారు.రిపోర్టర్ పెంటయ్యను పరామర్శించిన వారిలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల నేతలు ఉన్నారు.

## విజయమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలి మండికారి బాలాజీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఉప్పునుంతల మండల బీజేపీ నాయకత్వం ఎన్నికల సన్నాహకాల్లో బిజీగా ఉంది. ఈ క్రమంలో మండలంలోని అన్ని ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులతో ఎన్నికల సన్నాహక సమావేశం ఉప్పునుంతలలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ మండల అధ్యక్షుడు తోట్ల మహేష్ యాదవ్ అధ్యక్షత వహించగా, ప్రధాన అతిథిగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు,మండల ఇంచార్జ్ మండికారి బాలాజీ పాల్గొన్నారు.సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులు మొగిలి చంద్రు, రాయిచేడ్ ఆంజనేయులు, అలాగే నాయకులు కాకునూరి బ్రహ్మాచారి, మేడమోని రాజు ముదిరాజ్, సహదేవ్ యాదవ్, రమేష్ గౌడ్, అంజి, పాత్కుల శేఖర్, మహేష్, మల్లేశ్, ముకురాల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొని పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మండికారి బాలాజీ మాట్లాడుతూ, "బీజేపీ కార్యకర్తలు విజయమే తమ లక్ష్యంగా పెట్టుకొని కృషి చేయాలి. ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు ఇప్పటినుండే సిద్ధంగా ఉండాలి. ఎన్నికలు వాయిదా పడ్డా, ఎప్పుడు జరిగినా బీజేపీ తన సత్తా చాటేలా ప్రతి గ్రామంలో కృషి కొనసాగించాలి," అని సూచించారు.అలాగే ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా నిరాశ పరిచింది. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరంలోనే ప్రజల నమ్మకం కోల్పోయింది. ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీ పక్షాన తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు," అని విశ్వాసం వ్యక్తం చేశారు.బీజేపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించిన బాలాజీ, "గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సహకారం ఎంతో గొప్పది. స్థానిక సంస్థలకు కేంద్రం అందిస్తున్న నిధులతో గ్రామాలు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయి. కానీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిధులను సక్రమంగా వినియోగించడంలో విఫలమైంది," అని మండిపడ్డారు.అలాగే స్థానిక నాయకులు ప్రజలతో సన్నిహితంగా ఉండి, వారి సమస్యలను సమయానుసారం పరిష్కరించే ప్రయత్నం చేయాలని బాలాజీ పిలుపునిచ్చారు. "ప్రజలతో మమేకం కావాలి, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించాలి. కార్యకర్తల తపనతోనే పార్టీ బలం పెరుగుతుంది," అని ఆయన అన్నారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీ బలాన్ని మరింతగా పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం పాల్గొన్న నేతలు పార్టీ జెండాను ఊపి, "విజయమే లక్ష్యం బీజేపీనే భవిష్యత్" అంటూ నినాదాలు గర్జించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం10అక్టోబర్2025

# మూడు నెలలుగా జీతాలు చెల్లించని ప్రభుత్వం

1962 పశువైద్య సిబ్బంది అరి గోసవేతనాలు రాక సమస్యలు ఎదుర్కొంటున్న సిబ్బందిఉద్యోగాలను వదిలి వెళ్లిపోతున్న 1962 సిబ్బందిప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్క్షేత్ర స్థాయిలో మూగ జీవాలకు రాష్ట్ర వ్యాప్తంగా 400మంది సిబ్బంది వైద్య సేవలు అందిస్తూ పాడి రైతుల మన్ననలు పొందిన 1962 పశు సంచార వాహన సిబ్బంది కొన్ని నెలలుగా జీతాలు రాక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం 2017 వ సంవత్సరంలో గ్రామాల్లో మూగజీవాల వైద్య సేవల కోసం 1962 పశు సంచార వాహన సేవలను నియోజకవర్గా నికి ఒకటి చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది, సంచార పశువైద్య వాహనాల ద్వారా పాడి రైతుల రక్షణ మూగజీవాల వైద్య సేవలతో అందరి మన్ననలు పొందింది. క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న 1962 సిబ్బందికి జీతాలు సమయానికి రాక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో జీవికే యాజమాన్యమే జీతాలు చెల్లిస్తూ వస్తున్న ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో కొన్ని నెలలుగా 1962 సిబ్బందికి జీతాలు అందక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోతున్నారు.అంబులెన్స్ లో ఆధునీకరణ మందులు లేవు, పాడైపోయిన వాహనాలు. వైద్యులు సిబ్బంది జీతాలు చెల్లించడానికి ప్రత్యేకమైన బడ్జెట్ నిధులు విడుదల చేయలేదని ఉద్యోగాలను వదిలి సిబ్బంది పోతున్న ప్రభుత్వం పట్టించుకోకవడం బాధాకరం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతినెల జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పశు వైద్య సిబ్బంది కోరుతున్నారు









## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు::ఎస్సీ సామాజిక వర్గానికి అత్యంత ప్రాధాన్యత ఉంటుంది.

## "బరోసా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:09:: మద్దూరు న్యూస్:: మండలంలోని మర్మాముల గ్రామం, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కాలనీ పెద్దలు, మరియు యువకులు గురువారం మూకుమ్మడిగా, మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, జెడ్.పి.టి.సి, ఎం.పి.టి.సి, సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులకు మాత్రమే తమ పూర్తి సంపూర్ణ మద్దతు తెలుపుతామనీ, పార్టీలో చేరిన ఎస్సీ కాలనీ పెద్దలు యువకులు హామీ ఇవ్వడం జరిగింది. మరియు భవిష్యత్తులో మర్మాముల గ్రామ అభివృద్ధి ప్రణాళికలో, ఎస్సీ సామాజిక వర్గానికి అత్యంత ప్రాధాన్యత ఉండబోతుందని గ్రామ కాంగ్రెస్ పార్టీ వారికి బరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కాలనీ పెద్దలు మరియు యువకులు. తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమం


– వరంగల్ తూర్పు 41వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహణ ప్రజా గొంతుక / వరంగల్ / ప్రతినిధి దేవదాయ, ధర్మాదాయ మరియు పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మురళీధర్ రావు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న "ఓటు దొంగ గద్దె చోరీ" కార్యక్రమం భాగంగా, వరంగల్ తూర్పు నియోజకవర్గం 41వ డివిజన్ శంభునిపేట జంక్షన్లో సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో ఓటు దొంగతనంతో అధికారం దక్కించుకుంది. రాహుల్ గాంధీ దేశ ప్రజలకు ఈ మోసాన్ని ఆధారాలతో నిరూపించారు. ఇప్పుడు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల మద్దతు సేకరిస్తున్నాం,అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శృతి,శ్రీ నాగేంద్రస్వామి దేవస్థానం డైరెక్టర్లు వడ్లకొండ జగన్నాథం, వనం వేణు,మైనార్టీ నాయకులు లతీఫ్, జమీల్,ఈదుల బిక్షపతి,గద్దల యాదగిరి, పోలెపాక యాదగిరి, వేల్పుగొండ కుమార్ (కరాటే), గొంగళ్ల సాంబయ్య, మాచర్ల సాంబయ్య తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..





# జాలిముడి ఆంజనేయస్వామి దేవాలయంలో దొంగతనం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర : భయాలు తొలగించే అభయ ఆంజనేయుడి ఆలయంలోనే ఏకంగా చోరీకి పాల్పడ్డారు దొంగలు.మధిర మండలంలోని జాలిముడి గ్రామంలో దాసాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది.అర్ధరాత్రి ఆలయంలోకి చొరబడిన దొంగలు ఏకంగా హుండీనే ఎత్తుకెళ్లారు. హుండీలో సుమారు 20000 రూపాయలు ఉండొచ్చని గ్రామస్తులు తెలుపుతున్నారు




# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు బీఆర్ఎస్ పార్టీ దే

మీడియా సమావేశంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు బీఆర్ఎస్ పార్టీ దే అని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు.జిల్లా కేంద్రాల్లోని పల్లా క్యాంప్ కార్యాలయంలో గురువారం విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో,రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని,ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పై ఉన్న వ్యతిరేకత,కెసిఆర్ చేసిన అభివృద్ధి,పార్టీని గెలిపిస్తాయన్నారు.పొన్నాల అంటే పులి అని అవసరం ఉన్నప్పుడు గర్జిస్తుందన్నారు.ప్రజల పక్షాన తన పోరాటం కొనసాగుతుందని,తన పార్టీ మార్పుపై అధికార పార్టీ నాయకుల విమర్శలను తిప్పి కొడుతూ కాంగ్రెస్ నాయకులు అంత నీచ రాజకీయాలు చేయడం ఏంటి అని ఎద్దేవా చేశారు.కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు తాళ్ళ సురేష్ రెడ్డి,సీనియర్ నాయకులు పసుల ఎబెల్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దే సిద్దిలింగం,మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపెల్లి ప్రేమలత రెడ్డి,బండ యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఒంటరి పోరుకు సిపిఎం పార్టీ సిద్ధం,

ప్రజా పోరాటాలే ఆయుధం, ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెంస్థానిక సంస్థలకు జరగనున్న ఎన్నికలలో సిపిఎం పార్టీ ఒంటరి పోరుకు సిద్ధపడినట్లు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం కామ్రేడ్ స్వర్గీయ రామిశెట్టి పుల్లయ్య భవనం నందు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి నల్లమోతు హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు బుధవారం నామినేషన్లు వేయనున్నట్లు తెలిపారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించి, ప్రజా పోరాటాలని ఆయుదంగా తీసుకొని ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ కనిపించేది ఎర్రజెండా మాత్రమేనని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసింది సిపిఎం పార్టీని ప్రజలు గుర్తించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను ఆదరించండి ఆశీర్వదించండి గెలిపించండి, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజలలో ఎల్లప్పుడూ నికరంగా నిలబడే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి కోటేశ్వరరావు షేక్ లాల కన్నెబోయిన శ్రీనివాసరావు మేడగాని తిరుపతిరావు షేక్ నాగుల మీరా గౌర్రాజు రాములు కూడెల్లి నాగేశ్వరరావు తాళ్లూరి వెంకటనారాయణ నక్క పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



# సి.జె.ఐ.బి.ఆర్ గవాయ్ పై దాడికి పాల్పడిన వ్యక్తిని కటినంగా శిక్షించాలి. "మేక మాధవి గోపాల్"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:09:: మద్దూరు న్యూస్::సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడిని మద్దూరు మండలం గాగిళ్ళాపూర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ మేక మాధవి గోపాల్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ చరిత్రలో సనాతన మూరు?లు న్యాయవ్యవస్థను దిగజార్చే విధంగా సరిగా భావించి దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా న్యాయ వ్యవస్థలో పటిష్టమైన మార్పులు తీసుకురావాలని అటువంటి మూరు?లను బార్ కౌన్సిల్ నిబంధనలతో సత్వరసరీలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయ వ్యవస్థ విలువలు దిగజారే విధంగా ప్రవర్తించి షూ విసిరే ప్రయత్నం న్యాయమూర్తి పై జరిగిన దాడే కాక, మన న్యాయ వ్యవస్థ గౌరవం పైనా, రాజ్యాంగ స్ఫూర్తి పైన జరిగిన దాడిగా ప్రతి పౌరుడు భావించాలని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని అన్నారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థ గౌరవాన్ని, ప్రజాస్వామ్యాన్ని, కాపాడవలసిన బాధ్యత చట్టాలపై ఉందని వారు అన్నారు.

# అక్కరాజు పల్లి లో గంజాయి కలకలం..

ప్రజా గొంతుక తరిగొప్పుల మండలం అక్టోబర్ 9 తరిగొప్పుల మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అక్క రాజు పల్లి లో గంజాయి మొక్కలు కలకలం రేపాయి పోలీస్ వారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు అక్కరాజుపల్లికి వలస వచ్చిన సాకేత్ కమలేష్ 39 సంవత్సరాలు అను అతను తన ఇంటి ఆవరణలో ఒక గంజాయి మొక్క నాటి పెంచుతున్నాడని సమాచారం మేరకు ఎస్సై గుగులోతు శ్రీదేవి తన సిబ్బందితో ఆ ఇంటిని సోదా చేయగా 30 ఇంచుల పొడవు, 6.5 కేజీల బరువు గల మొక్కను పంచనామ చేసి స్వాధీనపరుచుకున్నారు. నిందితుడు సాకేత్ కమలేష్ పరారీలో ఉన్నాడు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...



# ఫోక్సో చట్టం పై అవగాహన

.పిల్లల భద్రత కోసమే ఫోక్సో చట్టం: సీఐ అబ్బయ్య ప్రజా గొంతుక తరిగొప్పుల మండలం అక్టోబర్ 9 మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి విక్రమ్, నర్మేట సీఐ అబ్బయ్య, తరిగొప్పుల ఎస్సై శ్రీదేవి హాజరయ్యారు. ఈ సదస్సులో విద్యార్థినులకు 1098, 100, 1930 హెల్ప్‌లైన్ నంబర్లు, అలాగే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా పోక్సో చట్టం మరియు చైల్డ్ మ్యారేజ్ గురించి కూడా సమగ్రంగా వివరించారు.జడ్జి విక్రమ్ మాట్లాడుతూ పోక్సో చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులపై జరిగే లైంగిక వేధింపులు తీవ్రమైన నేరమని, అలాంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లల భద్రత అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఎంఈఓ జానకి దేవి, భవిత సెంటర్ అడ్వకేట్ దయమణి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుధారాణి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునిత, అలాగే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటాం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 09 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి విలేజ్ వాసులు పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై గురువారం ఎమ్మెల్యే గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ గోపన్ పల్లి విలేజ్, పలు కాలనీ లో మౌలిక వసతులు కల్పిస్తామని, పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. గోపన్ పల్లి విలేజ్ లో త్వరలోనే పర్యటిస్తానని, త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తామని, పనులను దశల వారిగా పూర్తి స్థాయిలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్, యాదగిరి గౌడ్, అనిల్, నర్సింహ, శ్రీరామ్ రెడ్డి, నర్సింగరావు, సత్యనారాయణ, జితేందర్, రాజేందర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## సగరుల సంక్షేమం,అభివృద్ధి కోసం కృషి చేస్తా : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 09 (ప్రజాగొంతుక) : హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్ కాలనీ కి చెందిన సగర(ఉప్పర) సంఘం వాసులు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు అసోసియేషన్ సభ్యులు సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ నగర్ కాలనీ కి చెందిన సగర(ఉప్పర) సంఘం సభ్యులు మాట్లాడుతూ హఫీజ్పేట్ పరిసర ప్రాంతంలో 300 కుటుంబాలకు పైగా సగరులు నివాసం ఉంటున్నామని, తమకు ఉపయోగపడే విధంగా అందరికి ఆమోదయోగ్యమైన కమ్యూనిటీ హాల్ ను నిర్మించుకుంటామని, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీ సహాయ సహకారాలు అందిచాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తానని, అందరికి ఉపయోగపడే విధంగా అందరికి ఆమోదయోగ్యమైన కమ్యూనిటీ హాల్ ను నిర్మించుకోవడానికి ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. సగర సంఘం సంక్షేమం, అభివృద్ధి కోసం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్ని కులాల అన్ని వర్గాల శ్రేయస్సు కోసం ప్రభుత్వం పాటుపడుతోందని, నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరైన సగరుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడతానని, సగరుల అభివృద్ధి కోసం విశేష కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల, అన్ని కులాల శ్రేయస్సు కోసం పాటుపడుతోందని చెప్పారు. ప్రధానంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో సగర కులస్తులతో తనకు అవినాభావ సంబంధాలు ఉన్నాయని చెప్పారు. క్రమశిక్షణతో పాటు నిబద్ధతతో సగర కులస్తులు వ్యవహరిస్తూ ఉంటారన్నారు. మిగతా కుల సంఘాలకు సగర సంఘ వారు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నిరంతరం తాను నియోజకవర్గ అభివృద్ధి పైనే దృష్టి పెడతానని అందులో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, సగర (ఉప్పర) సంఘం అధ్యక్షులు వెంకట్రాములు సాగర్, గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ సాగర్, తిరుపతయ్య సాగర్, రంగయ్య సాగర్, సలహాదారులు అంపయ్య, కృష్ణయ్య, సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సాయి బాబా సాగర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు సాగర్, శివ సాగర్, సహాయ కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి మందాడి నారాయణ, సంయుక్త కార్యదర్శులు రాజు సాగర్, అనిల్ సాగర్, ప్రచార కార్యదర్శులు సాయిరాం, నర్సింలు, శ్రీధర్, మారుతి సాగర్, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తక్షణమే పెంచిన బస్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి : సాయిబాబా

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 09 (ప్రజాగొంతుక) : ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన బస్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. ఆర్టీసీ బస్సులో చార్జీల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చలో బస్ భవన్ కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో గురువారం కొమిరిశెట్టి సాయిబాబాను పోలీసులు అరెస్ట్ చేసి రాయదుర్గం




పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో చెన్నం రాజు, దారుగుపల్లి నరేష్, రాజు ముదిరాజ్,ఆకుల యాదగిరి, రమేష్ గౌడ్, అనిల్ సింగ్, శామ్లెట్ శ్రీనివాస్,అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం రైతుల కోసం డ్రయింగ్ మిషన్ కోనుగోలు చేసిన మధిర మార్కెట్ కమిటీ.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మార్కెట్ యార్డ్ నందు డ్రయింగ్ యంత్రాన్ని ఇండస్ట్రీ యజమానితో కలిసి డ్రయింగ్ యంత్రాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ బండారు నరసింహారావు.రాబోయే ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని రైతులకు సౌకర్యవంతంగా ఉండేందుకు మధిర మార్కెట్ కమిటీ వారు సివిల్ సప్లై ఆదేశాలతో డ్రయింగ్ మిషన్(ధాన్యం ఆరుదల చేయు యంత్రం) కొనుగోలు చేయనైనది.ఇప్పటివరకు హార్వెస్ట్ చేసిన ధాన్యం కళ్ళాల్లో లేదా రోడ్లపై ఎండపెట్టు విధానం కొనసాగుతుంది అందువల్ల రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయి అంతే కాకుండా వర్షం వచ్చి ధాన్యం తడిసి రైతులకు నష్టం జరుగుతుంది.ఇకనుంచి పచ్చి ధాన్యం (వడ్లు)డైరెక్ట్ గా డ్రియింగ్ మిషన్ ద్వారా కేవలం మూడు గంటల సమయంలో ఆరుదలు చేసి కాటా వేసి అమ్ముకునే విధంగా రైతులకు ఇబ్బంది లేకుండా ఈ యంత్రం ఉపయోగపడుతుందని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అన్నారు.వీరి వెంట సెక్రటరీ కే చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఐలూరు సత్యనారాయణ రెడ్డి, పీసీసీ సభ్యులు శీలం ప్రతాప రెడ్డి తదితరులు ఉన్నారు.



## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి.

ప్రజాగొంతుక (పాపన్నపేటఅక్టోబర్ 9)మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన శేరి.మహబూబ్ ఇటీవల మరణించారు. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి గురువారం నాగ్సన్ పల్లి గ్రామానికి చేరుకొని మృతుడి భార్య రేష్మా వారి పిల్లలను పరామర్శించి ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపారు. అధైర్యపడొద్దు అండగా ఉంటామని భరోసాను కల్పించారు.అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు సోములు,సామెల్, మాధవ రెడ్డి, సాయి వర్ధన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్న శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు

శేరిలింగంపల్లి,ప్రతినిది, అక్టోబర్ 09 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నానక్ రామ్ గుడాలో నాటుసారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, శంషాబాద్ పోలీసులు తనిఖీలు చేస్తుండగా బజార్ వాలే కిషన్ సింగ్, అతని భార్య రేఖ భాయ్ లు స్కూటీ పై 10 లీటర్ల నాటుసారాతో



పట్టుబడ్డారని తెలిపారు. నాటు సారాను దూల్ పేట నుండి నానక్ రామ్ గూడాకు తరలిస్తున్నారన్న విషయం తెలుసుకొని తనిఖీలు నిర్వహించి అరెస్ట్ చేశామని తెలిపారు. నాటు సారా రవాణాపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

## మట్టి మాఫియా కి ఎదురులేదా ?



ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం ముదిగొండ మండల పరిధిలో కొన్ని గ్రామాలలో దర్జాగా మట్టి మాఫియా కొనసాగుతున్నది పేరుకే అభివృద్ధి. ప్రభుత్వ ఆదాయం విషయంలో శూన్యం గ్రామ పరిధిలో పర్మిషన్ రెవెన్యూ పరిమిషన్ మైనింగ్ పర్మిషన్ లేకపోయినా దర్జాగా మట్టి మాఫియా గుట్టలను కబ్జా చేసి మట్టిపై వ్యాపారం చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మట్టి మాఫియాను నివారించకపోతే గుట్టలను లేకుండా చేస్తే మానవ మరియు జంతు జీవరాశులకు మనుగడకే ప్రమాదంగా తయారవుతారు. ఎలక్షన్ కోడ్ లెక్కచేయకుండా మట్టి మాఫియా ఇలా చేయడం అధికారులు పట్టించుకోకపోవడంతో మట్టి మాఫియాను ఎవరు ఆపలేక పోతున్నారు . కాబట్టి తక్షణమే మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు




## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 9 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామ శివారు లో పేకాట ఆడుతున్నారని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ పోలీసు సిబ్బంది తో పేకాటరాయుళ్లపై దాడి చేయగా, పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద గల 8850 /- రూపాయలు మరియు ఆరు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టనైనది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పెగడపల్లి మండల పరిధిలో ఎలాంటి నిషేధిత ఆటలు ఆడడం గాని, ఆటలాడే వారిని ప్రోత్సహించడం గాని చేయరాదుని హెచ్చరించారు మీ గ్రామంలో పేకాట ఆడుతున్నట్టు తెలిసిన యెడల అట్టి సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేసిన, వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం అని ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు

## బీసీలు ఆధైర్యపడవద్దు

### బీసీ రిజర్వేషన్ సాధించుకుందాం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బీసీలు ఆధైర్యపడవద్దు అని,బీసీ రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధించుకుందాంఅని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు.ఓటమి భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలను బిఆర్ఎస్ ,బిజెపి పార్టీలు అడ్డుకుంటున్నాయని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలలో, బీసీ వర్గాలలో వస్తున్న ఆదరణను ఓర్చుకోలేకనే ఎన్నికలను వాయిదా వేయాలంటూ కోర్టులను ఆయా పార్టీలు ఆశ్రయిస్తున్నాయని అందుకు ఇప్పుడు జరుగుతున్న తతంగాలే నిదర్శనమని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగటి విద్యనాథ్ ఎద్దేవా చేశారు. సత్తా ఉంటే ప్రజాక్షేత్రంలో నిలబడి గెలిచి చూపించాలని ఇలా ఓటమి భయంతో వెనకడుగు వేయడం సమంజసం కాదని ప్రజలకు సమాధానం చెప్పాల్సిన రోజు ఒక రోజు వస్తుందని వారు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీ రిజర్వేషన్ను సాధించుకుంటామని దిమా వ్యక్తం చేశారు.